# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 01 ఆగస్టు 2022


## శ్రీరామ కీర్తనలతో మారుమ్రోగిన విసనకర్రవాండ్లపల్లె

పెద్దతిప్పసముద్రం, జులై 31 ప్రభాతవార్త :



మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయితీ విసనకర్ర వాండ్లపల్లెలో నూత నంగా వెలిసిన శ్రీసీతారామలక్ష్మణ హనుమాన్ విగ్రహాలకు ప్రాణప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో భా గంగా ఆదివారం రామకీర్తనలు, భజనలు హోరెత్తాయి. ఈ విగ్రహాలకు గత మూడు రోజులుగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఆదివారం ప్రతిష్టించారు. ఈ ప్రాణ ప్రతిష్ట కార్య క్రమానికి మండలంలోని పలు గ్రామాలనుంచే కాకుండా పట్టణాల నుంచి కూడా అధికసంఖ్యలో విచ్చేశారు. పిటిఎం, బి.కొత్తకోట, ములకలచెరువు, మల్లెల, బూచిపల్లె, కందుకూరు, టిసదుం, మద్దయ్యగారిపల్లె, కమ్మచెరువు, చెన్నరాయునివా రిపల్లె, కొత్తపల్లె కువ్రాండ్లపల్లె తదితరగ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి పుష్పపల్లకిలో అలంకరించి పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మాచనూరు సుబ్బరాయుడు

మైదుకూరు, జులై 31, ప్రభాతవార్త:



మైదుకూరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జిగా వ్యాపారవేత్త, రైస్‌మిల్ యజమాని మాచనూరు సుబ్బరాయుడును పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఆది వారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి నియామక పత్రాన్ని విలేకరుల సమావేశంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి కొద్ది కాలంలో సుబ్బరాయుడు పార్టీలో చేరి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ అందరి మన్ననలు పొందుతున్నందున రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు ఆదేశాల మేరకు నియామకం జరిగిందన్నారు. సుబ్బ రాయుడు మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో గత 20 నుంచి 30 సంవత్స రాలుగా నియోజకవర్గంలో శ్రేయోభిలాషులు, అభిమానులు ఉన్నారని వారందరి ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించి పార్టీని ముందుకు నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, రాజమోహన్‌రె డ్డి, ఆరవేటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ విజయవంతం చేద్దాం

### ఇంటింటా మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి
### ఆర్జేడీ మార్తాల వెంకటకృష్ణారెడ్డి పిలుపు

రాయచోటి, జులై 31, ప్రభాతవార్త:



దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు ఆజాది కా అమృత్ మహోత్సవ్ వేడుకలను అన్ని పాఠశాలలలో విజయవంతం చేయాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకటకృష్ణారెడ్డి కోరారు. దేశపౌరులలో, విద్యార్థులలో దేశభక్తి భావాన్ని నింపేందుకు ఆజాది కా అమృత్ మహోత్సవ్ దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలలో దేశభక్తి గీతాల పోటీలు, ర్యాలీలు, వ్యాసరచన, వక్తృత్వ, నాటక పోటీలు, డాన్స్, పెయింటింగ్, క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలలో దేశభక్తి నేపథ్యంలో సాంస్కృతిక ఉత్సవం నిర్వహించాలన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లోని'' హర్ ఘర్ కా తిరంగా'' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ప్రజలకు దేశ భక్తిభావాన్ని పెంపొందించాలన్నారు. ఇందుకోసం ఆగస్టు 11 నుండి 15వ తేదీ వరకు వందేమాతరం, రఘుపతి రాఘవ రాజారాం వంటి వాటితో పాటు మరికొన్ని దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో విద్యార్థులచే ర్యాలీ, ప్రభాత్ ఫేరీ (మార్నింగ్ వాక్) నిర్వహించాలన్నారు. పాఠశాలల పరిధిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత సహకారంతో ప్రతి విద్యాసంస్థపై, కార్యాలయాలు, ఇళ్లపై త్రివర్ణపతాకం రెపరెపలాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 13న ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో సెల్ఫీ ఫోటోలు దిగి వాటిని https:harghartiranga.com అనే వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఫ్లాగ్ కోడ్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్స్, మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాలలో పాల్గొని పాఠశాలల విద్యార్థులను పాల్గొనేలా చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కోవిడ్ ప్రోటోకాల్ మేరకు తగిన జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, జులై 31, ప్రభాతవార్త:



కోవిడ్ కేసులు పెరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో.. ప్రతి ఒక్కరు కోవిడ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించడంతో పాటు మాస్కులు ధరించడం, తరచూ శానిటైజర్ వాడడం వల్ల కోవిడ్ కట్టడి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోవిడ్ ను కట్టడి చేయ డం ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధికి వైసీపీ పెద్దపీట: ఎమ్మెల్యే

రైల్వేకోడూరు రూరల్, జులై 31

ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగట్టుపోడు గ్రామంలో సర్పంచ్ గోపి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజాస్వామ్య సమస్యలను వేగవంతంగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించారు. గ్రామంలో కొన్ని అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలను, మౌళిక వసతులను స్థానిక సర్పంచ్ గోపి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఉర్లగట్టుపోడు గ్రామ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, ముఖ్యంగా ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అన్నింటిని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామంలో సిసి రోడ్లు, గ్రామ సచివాలయ నిర్మాణాలు, క్లీనిక్‌లు వేగవంతంగా పూర్తి చేసి ప్రజా సమస్యల పట్ల అధికారులు వెంటనే స్పందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వ పనితీరుపట్ల ఆయన క్షుణ్ణంగా గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మిగిలి ఉన్న సమస్యలను వెంటనే పూర్తిచేసే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, పెండింగ్ పనులు కూడ వేగవంతంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్నిరంగాల్లో ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయి, ఎఇ కామేశ్వర్‌రావు, తహశిల్దారు రామ్మోహన్, ఎంఇఒ రామయ్య, ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్ రావు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి జనార్దన్ రాజు, వైసిపికి చెందిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గురాయి కూలీలకు భరోసా ఎక్కడ?

### చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న కూలీలు
### దండుకుంటున్న దళారులు



ఓబులవారిపల్లె, జులై 31, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాత గాంచిన మంగంపేట బెరైటీస్ గనుల నుంచి స్టాక్ మార్కెట్‌కు పంపి ఆ తరువాత బయ్యర్లకు వ్యాపారస్థులకు ముగ్గురాయిని సరఫరా చేస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ బరువున్న ముగ్గురాయి కూలీలతో సమ్మెట్లతో కూలీలు చిన్న చిన్న ముక్కలు చేస్తారు. అయితే కొంత మంది దళారులు వ్యాపారుల వద్ద ఒక టీంగా ఏర్పడి ముగ్గురాయి కూలీలను, రాయి కొట్టే వారిని పిలిపించి రాయిని ముక్కలు చేయిస్తూ ఆ తరువాత యంత్రాలతో ఆయా ప్రాంతాల కంపెనీలకు స్టాక్ మార్కెట్‌లకు సరఫరా చేస్తారు. అయితే ముగ్గురాయి కూలీలకు మాత్రం నిర్దేశించిన కూలీ ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. వీరికి ఎటువంటి ప్రమాద బీమా కానీ, భరోసా కాని ఉండవు. ముగ్గురాయి కూలీలకు భరోసా ఎక్కడంటూ పలువురు కూలీలు ఆరోపిస్తున్నారు. కూలీలకు లేబర్ కమీషన్ ద్వారా ఇన్సూరెన్స్ చేయిస్తే ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడు వారికి ప్రమాద బీమా వర్తించేలా పనులు చేయించుకుంటున్న వ్యాపారులు, దళారులు ష్యూరిటీ ఇన్సూరెన్స్ చేయించి భరోసా ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు. దశాబ్దాల కాలంగా ఈ తంతు యథావిధిగా సాగుతోందని మా బతుకులు గురించి పట్టించుకునే నాతుడు లేడని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా లేబర్ అధికారులు స్పందించి మాకు ప్రమాద బీమాను చేయించాలని కూలీలు కోరుతున్నారు.

## కొండెక్కిన గిరిజనుల జీవితాలు..

### మెరుగైన విద్యకు నోచుకోని విద్యార్థులు
### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల విద్యకు కోట్లు ఖర్చు చేస్తున్నా మసకబారుతున్న బతుకులు
### పొలాల వెంట బడిఈడు పిల్లలు



మెరుగైన విద్యకు నోచుకోని గిరిజన విద్యార్థులు

ఓబులవారిపల్లె, జులై 31, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని 5 మండలాలు కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లో అధిక సంఖ్యలో గిరిజనుల కాలనీలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని అమృత మహోత్సవాలు జరుపుకుంటున్నా గిరిజనుల బతుకులు బండబారుతున్నాయన్న విమర్శలు లేకపోలేదు. బతుకు దెరువు కోసం కొన్ని శతాబ్ధాల నుంచి ఎక్కడెక్కడినుంచో వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్నప్పటికీ కొన్ని గిరిజనుల కాలనీలో మౌలిక వసతులు లేకుండా పోతున్నాయి. గిరిజనుల విద్యార్థులకు మెరుగైన విద్య అందక కొన్ని చోట్ల పొలాల వెంట తల్లిదండ్రుల వద్దనే ఉండి విద్యకు నోచుకోలేని విద్యార్థులు ఉన్నారు. 95% యానాది ఉప కులానికి చెందిన వారే సాధారణంగా వీరి ఇతర సామాజిక వర్గాలకు దూరంగానే ఉంటాయి. తమ సమస్యల గురించి ఎవరికీ చెప్పుకోలేరు. వీరి బలహీనతను దళారులు దండుకుంటున్నారు. ఇలాంటి గిరిజనుల కాలనీల్లో కనీస వసతులు లేక కొన్ని గ్రామాలు ముళ్లపొదల్లోనే దర్శనమిస్తుంటాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా వారి జీవితాల్లో వెలుగులు నింపలేకపోతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఎన్ని నిధులు మంజూరు చేసినా అవి అర్హులకు అందక అనర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ అలాగే కొంత మంది పెత్తందారులు వారి పేరు చెప్పుకొని యమ దర్జాగా నిధులు కాజేస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. సంబంధిత అధికారులు గిరిజనుల అభివృద్ధి కోసం పక్క నుంచి అవగాహనలేని గిరిజనుల కాలనీల్లో అవగాహన కల్పించి అన్ని విధాలా వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన నాయకులు కోరుతున్నారు.

## సమస్యలపై ఆరా తీసిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం, జులై 31 ప్రభాతవార్త:



మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ మన్నేరువాండ్లపల్లిలో ఆదివారం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి గ్రామ సమస్యలపై టిడిపి నాయకుల కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని సమస్యల గురించి అధికార పార్టీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని తమ ప్రభుత్వం వస్తే అన్ని రకాల అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. వైఎస్ పాలన రాక్షస పాలన అని అన్నారు. గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో ఎలాంటి సౌకర్యాలు లేవని టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం జరిగేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ తమ పార్టీ త్వరలో అధికారంలోకి వస్తుందని అప్పుడే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ హరి నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ భాస్కర్, టిడిపి నాయకులు రాజారెడ్డి, మన్నేరు రామాంజులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ అనుమతులు రద్దు చేయాలి

వీరబల్లి, జులై 31 ప్రభాతవార్త



మండలంలోని సోమవారం గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక రీచ్ కు ఇచ్చిన అనుమతులను వెంటనే ప్రభుత్వం రద్దుచేసి అక్కడి రైతులను ఆదుకోవాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ముద్దులూరు భానుగోపాల్ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ కారణాలతో కొందరికి దోచి పెట్టేందుకు ఈ అనుమతులు ఇవ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆ ప్రాంతంలో ఇసుక రీచ్ కొనసాగితే సోమవారం గ్రామ పంచాయతీలోని ఎనిమిది పల్లెల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ నది పరివాహక ప్రాంతంలోని బోర్లు, ఫిల్టర్లు పూర్తిగా అడుగంటిపోయి చుక్కనీరు దొరికే పరిస్థితి ఉండదని తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో రాగిమానుదిన్నెపల్లి, తొగటపల్లె, మాదిగ పల్లె, చిలకపాటివాండ్లపల్లె, వడ్లమూడి వాండ్ల పల్లె,బోయపాటి వాండ్లపల్లె, కమ్మపల్లె, పుత్తవాండ్లపల్లె లకు తాగునీటి సమస్య కూడా తలెత్తుతుందని చెప్పారు. సాగునీరుకు తీవ్ర ఇబ్బం దులు తలెత్తడం వల్ల ఆ ప్రాంతంలోని పొలాలు బీల్లుగా మరే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. గత నాలుగు రోజులుగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్క డ జరుగుతున్న రోడ్డు పనులను అడ్డుకున్నారని అయినప్పటికీ అధికారులు పోలీసుల సహకారంతో అక్కడ పనులను కొనసాగిస్తుండడంతో రైతులు ప్రతిఘటించడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా రైతుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు అక్కడ ఇసుక రీచ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే సోమవారం గ్రామ పంచాయతీలోని రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

చింతకొమ్మదిన్నె జూలై 31 ప్రభాతవార్త



కడప-రాయచోటి జాతీయ రహదారిలోని మద్దిమడుగు సమీపంలో ఆదివారం అర్‌టిసి బస్సు అటో ఢీ కోన్న ప్రమాదంలో దేరంగులు శ్రీనివాసులు(48) షేక్‌మున్నీషా(32) అనే ఇరువురు మృతి చెందగా మరో మగ్గురు గాయాల పాలయ్యారు. అదివారం పుంగనూరు డిపోకు చెందిన అర్‌టిసి బస్సు కడప నుండి పుంగనూరుకు వెళ్లతుండగా మద్దిమడుగు సమీపంలోకి రాగానే రాయచోటి వైపు నుండి ఆటో కడపకు వస్తుండగా ఆర్‌టిసి బస్సు అటో ఢీకోనడం జరిగింది. ఈ ప్రమాదంలో అటో డ్రైవర్ శ్రీనివాసులు.అటోలో ప్రయాణిస్తున్న షేక్ మన్నీషా లు అక్కడిక్కడే మృతిచెందారు. మృతుడు శ్రీనివాసులు గాలివీడు మండలం అవులరెడ్డిగారిపల్లెకు చెందినవారు. మృతురాలు షక్‌మన్నీషా పెండ్లిమర్రిమండలం బాలిరెడ్డిగారిపల్లెకు చెందినవారుగా పోలీసులు తెలిపారు. ఆటోలో ప్రయానిస్తున్న మరో ముగ్గురు గయపడ్డారు.సమాచారాన్ని తెలుకోన్న సికె దిన్నె ఎస్ఐ అరుణ్‌రెడ్డి, పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి శవాలను పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఆత్మీయ అభినందన సభ

కాశినాయన/ పోరుమామిళ్ల రూరల్,

జులై 31, ప్రభాతవార్త:



మండలంలోని సరిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో ఆశ్రమాన్ని స్థాపించి అనాథలను అక్కున చేర్చుకోవడం అభినందనీయమన్నారు. మలి వయస్సులో తమ పనులు తాము చేసుకోలేక అవస్తలు పడుతుంటారు. అలాంటి వారిని ఆదుకుంటూ మన ప్రాంతంలో విశిష్ట సేవలు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. రామకృష్ణ రామ తులసి దంపతులు గొప్ప మనస్సుతో సేవలు చేయడం ఆనందంగా ఉంద న్నారు. భవిష్యత్‌లో అన్ని రకాలుగా ఆశ్రమానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ఆశ్రమంకు సంబంధించిన వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఆశ్రమానికి అండగా నిలిచిన దాతలను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు రాజోలు శ్రీధర్‌రెడ్డి, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, రంగరాజు, గురుమూర్తి, రమణారెడ్డి, సంస్థలు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీ అమ్మవారి ధ్వజస్తంభ కార్యక్రమంలో బడిగించల

వార్త IVవ పేజీలో

## అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటిన రాజంపేట క్రీడాకారులు



రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త

ఆజాదిక మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు సాయిరాజేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటెక్ మీట్, ఎంపికలో రాజంపే ట విద్యార్థులు ప్రతిభ చాటారు. పరుగు పందెంలో 600 మీటర్ల విభాగంలో పి.గురుతేజిత(కేంద్రియ విద్యాలయం రాజంపేట) మొదటి బహుమతిని సాధించింది. 800 మీటర్ల విభాగంలో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని జి.ముని రమ్యశ్రీ ప్రథమ స్థానాన్ని అండర్-16 విభాగంలో కైవసం చేసుకొంది. అలాగే 800 మీటర్ల విభాగంలో పి.కమాల్ బాషా (ప్రభుత్వ హైస్కూల్ రాజంపేట) ద్వితీయ స్థానంలో నిలిచాడు. 100 మీటర్ల పరుగుపందెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పి.వాసంతి రెండో స్థానంలో నిలిచింది. అలాగే 800 మీటర్ల విభా గంలో కూడ వాసంతి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో బి.రవి నాలుగోస్థానంలో నిలిచాడు. ఇ.వంశీవర్ధన్ కూడ ప్రతిభను చాటి అండర్-20 విభాగంలో 4వ స్థానంలో నిలిచాడు. 100 మీటర్ల పరుగుపందెంలో పి.కమాల్ బాషా 4వ స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల వెంట రాజంపేట శాప్ కోచ్ హరీష్‌రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా సువస్త్ర మెగా షాపింగ్ మాల్ ప్రారంభం





బద్వేలు అర్బన్, జులై 31 ప్రభాతవార్త :

పట్టణంలోని మైదుకూరు మోర్ సూపర్ మార్కె ట్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన సువస్త్ర మెగా షాపింగ్ మాల్‌ను ఆదివారం ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ప్రారంభోత్స వానికి హాజరైన పలువు రు నాయకులకు సువస్త్ర షాపింగ్ మాల్ నిర్వాహకులు గోపవరం లక్ష్మి నరసయ్య కుటుంబీకు లు భారీ బాణసంచా కాల్చి ఘనసాగతం పలికి వారిని శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని మునుపెన్నడూ లేని విధంగా నగరాన్ని తలపించే విధంగా సువస్త్ర మెగా షాపింగ్ మాల్‌లో ప్రజలకు వివాహాది శుభకార్యాలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో వివాహాది శుభ కార్యాలు జరిగినపుడు ఖరీదైన వస్త్రాలు కావాలంటే ప్రొద్దుటూరు, నెల్లూరు, కడప లాంటి నగరాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండేదని, అయితే బద్వేలు ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటు ధరలలో అన్ని వస్త్రాలు ఏర్పా టు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, స్టేట్ డైరెక్టర్స్ సుందరరామిరెడ్డి, అల్లా బకాష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బోడపాడు రామసుబ్బారెడ్డి, వంకెల పోలిరెడ్డి, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, బిల్డింగ్ యజమాని తుమ్మలపెంట సురేష్ బాబు, యద్దారెడ్డి, ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాది రెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపా లస్వామి, సాయి కృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ డా॥ మునెయ్య, రాగిమాను ప్రతాప్ కుమార్, సరిటాల మౌలాలి, శివాలయం అధ్యక్షులు రఘురామిరెడ్డి, పంగా చెన్నకృష్ణారెడ్డి, డా॥ నేలటూరి వెంకట సుబ్బారెడ్డి, జడ్పీటీసి పోలిరెడ్డి, బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను, ఉద్యోగులను ముంచిన జగన్

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:

ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం జగన్ సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని, డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్టు పద్ధతిని కాకుండా రెగ్యులర్ చేస్తామని హామీ లిచ్చి నిరుద్యోగులను, ఉద్యోగులను, యువతను ముంచిన వైసీపీ ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఒక నెలలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు మాట తప్పారని జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులతో మాట్లాడే ధైర్యం కూడా మీకు లేదు, ఒక వైపు ప్రభుత్వ విధానాల్ని వ్యతిరేకించవద్దని నేడు ఉద్యోగులనే భయపడే స్థాయికి వచ్చారన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదా, ఉత్తర కొరియాలో లాగా కిమ్ అధ్యక్ష పాలన జరుగుతోందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 12వ తేదీ వరకు 11 రోజుల పాటు 52 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8 పార్లమెంటు నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. నిన్న గుడివాడలో అమర్‌నాథ్‌రెడ్డి మద్యపాన నిషేధం చేస్తామని ఎన్నికల హామీలో ఇవ్వలేదని చెప్పారు. ఆ మాట అనడానికి మీ మంత్రికి సిగ్గు లేదా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మీ సొంత జిల్లా కడపను బార్ లైసెన్స్ విషయంలో రూ.1.83కోట్లు తెచ్చి టాప్‌లో నిలిపారని పేర్కొన్నారు. మనీ యాప్‌లతో ప్రజలు రుణాలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకుంటూ చనిపోతూ ఉంటే నోరు మెదపలేకున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, లక్ష్మణరావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక..



జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:

సీపీఐ నియోజకవర్గం 5వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్ర హాజరై ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి నిరుద్యోగ ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వంపై పెద్దఎత్తున ఆందోళన చేయాలన్నారు. మైలవరం మండలం వద్దిరాల, గొల్లపల్లి, ఉప్పలపాడు, చిన్నబెస్తవేముల గ్రామాల్లో ఏసీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం అదే విధంగా ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి జలాశయం ముంపు గ్రామాలలో పునరావాసం కల్పింఏ వరకు పోరాటం చేయాలని సభలో తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ కార్యదర్శిగా మూలె వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మిడుతూరు ప్రసాద్ నారాయణ, కోశాధికారి మనోహర్ బాబునఉ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 11మంది కార్యవర్గ సభ్యులకు గాను 25 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, చేతి వృత్తుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరయ్య, వివిధ మండలాలు సీపీఐ కార్యదర్శులు కమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ముస్లిం ఐక్యవేదిక సమావేశం



కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:

కడప కన్వెన్షన్ హాలులో ఆదివారం ముస్లిం ఐక్య వేదిక వేల మందితో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, ప్రొద్దుటూరు, రాయచోటితో పాటు విజయవాడ, గుంటూరు నుంచి వేల మంది ప్రముఖులు విచ్చేశారు. ముఖ్యాంశాలు ఏమనగా ముస్లిం ఐక్యవేదిక నిర్ణయించిన వాటిలో మొట్ట మొదటిది రాష్ట్రంలో ముస్లిం సోదరులకు 4% ఏవిధంగా రిజర్వేషన్ కల్పిస్తున్నారో అదే విధంగా 2024 సంవత్సరంలో నిర్వహించే ఎన్నికల్లో ముస్లిం జనాభా ప్రకారం 12 ఎమ్మెల్యే సీట్లు అలాగే ఎమ్మెల్సీ పది సీట్లతో పాటు నామినేటెడ్ పదవుల్లో 4% తక్కువ కాకుండా కల్పించాలని అలాగే రాజ్యసభలో ఎమ్మెల్సీ రాజ్యసభ సంఖ్య పెంచాలని తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ లోను రావడం లేదని దాని మీద అధ్యయనం చేయాలని ఇస్లామిక్ బ్యాంక్ రాలేదు. దాని మీద అధ్యయం చేయాలన్నారు. విద్యా, వైద్య రంగ ముస్లిం సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముస్లింలు ఏ విషయంలో కూడా కలిసి మెలసి పని చేస్తామని తెలిపారు. ప్రత్యేకంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూరాజకీయాలు అతీతంగా షేక్‌లు, సయ్యద్, పటాన్లు, సెల్ఫీలు ఇవన్నీ అతీతంగా కలిసిమెలసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు.

## ములకలచెరువులో కుంభవృష్టి వర్షం

ములకలచెరువు, జులై 31, ప్రభాతవార్త:

ములకలచెరువు మండలంలో శనివారం అర్ధరాత్రి ఒక్కసారిగా కుంభవృష్టి వర్షం కురిసింది. గత వారం రోజులుగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఎండలు అధికంగా కాస్తుండడంతో ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో రోడ్లపై నీరు చేరింది. ఈ వర్షం ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంటకు ఊపిరి పోసిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా కాస్తున్న ఎండలకు పనులకు వెళ్లే కూలీలు వర్షాకాలంలో కూడా ఎండలు ఇలా కాయడం లేదని ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## ఎంపీజే నూతన కమిటీ ఎన్నిక



ప్రొద్దుటూరు అర్బన్, జులై 31, ప్రభాతవార్త:

మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టిస్ కడప జిల్లా కార్యకర్తల సమావేశం పొద్దుటూరులో స్థానిక జిన్నా రోడ్డు ఎంపీజేలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్లా రజాక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కొన్ని శక్తులు మతాల పేరిట కుంపట్లు పెడుతూ సోదరులుగా ఉన్న భారతీయులను విభజించాలన్న ప్రయత్నాన్ని వమ్ము చేస్తూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ప్రజలపై ఉందని, అలాగే రాష్ట్రంలో కొన్ని ప్రాధాన్యతలను ఎంచుకొని పనిచేస్తుందని, ముఖ్యంగా రైట్ టు ఫుడ్, రైట్ టు హెల్త్, రైట్ టు ఎడ్యుకేషన్, రైట్ టు హ్యూమన్ రైట్స్ మీద ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలకు రావాల్సిన హక్కులను ప్రజా చైతన్యంతో, ప్రజా ఉద్యమాలతో నేరవేర్చడానికి ప్రయత్నిస్తుందన్నారు. మరో గౌరవ అతిథి ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ భారతదేశం శాంతియుత దేశమని ఇక్కడి రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడ లేదని అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉన్నాయని, వాటిని పొందే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఎంపీజే కార్యకర్తలు భారతదేశ ఔన్నత్యానికి శాంతి మరియు న్యాయం కొరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ కార్యకర్తలు ఒక ప్రెషర్ గ్రూపుగా ప్రజలకు సేవలు అందించాలని, రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఎంపీజే వారధిగా పనిచేస్తుందని, ఈ సంస్థలో జాయిన్ అయి ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసెందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి తొలి పలుకులను షేక్ జాకీర్ హుస్సేన్ ఉమ్రి మాట్లాడారు. ఈ సభ అనంతరం పొద్దుటూరు ఎంపీజే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా హుస్సేన్ బాషా, ఉపాధ్యక్షుడుగా నజీర్ అహ్మద్, కార్యదర్శిగా మహ్మద్ అస్లం, సహాయ కార్యదర్శిగా రవి, కోశాధికారిగా ముహమ్మద్ హనీఫ్, మీడియా కార్యదర్శిగా మహబూబ్ బాషాలు ఎన్నికయ్యారు.

## బీజేపీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి



జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్రకుమార్ మాదిగ మండల అధ్యక్షులు పుల్లన్న మాదిగ ఆధ్వర్యంలో 11వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలను తహసీల్దారు కార్యాలయం ఆవరణలో కొనసాగించారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు, నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు బాల ఓబయ్య పూలమాలలు వేసి ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న సుదీర్ఘ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని రాజకీయ పక్షాలు పార్లమెంటులో వర్గీకరణకు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. 11వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలో మండల అధ్యక్షులు బ్రహ్మయ్య, నాగేంద్ర, పుల్లన్న, రామాంజనేయులు, రాజు, రవి, హరి, మారెన్న, జయరాములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అమర గాయకుడు రఫీకి నివాళి..



కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:

ఎన్నో మధురమైన పాటలు పాడిన మహా గాయకులు మహ్మద్ రఫీ అని యూఎంఎఫ్ అధినేత రఫీక్‌ఖాన్ అన్నారు. ఆదివారం హబీబుల్లావీధిలో కడప జిల్లా నందమూరి అభిమానులు జిల్లా ఎన్‌బీకే గౌరవ అధ్యక్షులు అల్లాబకాష్ ఆధ్వర్యంలో మహ్మద్ రఫీ 42వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముందుగా రఫీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రఫీ స్వర్గీయ ఎన్టీ రామారావు నటించిన చిత్రాలు ఆరాధన, భలేతమ్ముడు చిత్రాలలో ఎన్నో అందమైన పాటలు పాడారన్నారు. అలాంటి పాటలను ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే సేవా సమితి అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఎన్టీఆర్, ఎన్‌బీకే అభిమానులు అల్తాఫ్, రఘురామ్, గౌస్ బాషా, గౌస్‌పీర్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నూతన మండల, పట్టణ కమిటీ ఎన్నిక



ములకలచెరువు, జులై 31, ప్రభాతవార్త:

సీపీఐ ములకలచెరువు పట్టణ, మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి తెలిపారు. ములకలచెరువు పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా వేమ నారాయణ, ఆదినారాయణ, కుమారస్వామిలను ఎన్నుకోగా, ములకలచెరువు మండల ప్రధాన కార్యదర్శిగా అంజనప్ప, కార్యదర్శి సభ్యులుగా నారాయణ, భాస్కర, వెంకటస్వామి, రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల, పట్టణ కార్యదర్శులు ఆనంద్, అంజనప్పలు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారానికి పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఆగస్టు 11, 12న జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగే జిల్లా స్థాయి మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నమూనా టెట్ కు అపూర్వ స్పందన

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్



నమూనా టెట్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్

బద్వేలు అర్బన్, జులై 31 ప్రభాతవార్త :

డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ నందు జరిగిన నమూనా టెట్ కు నిరుద్యోగుల నుండి అపూర్వ స్పందన లభించిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ నందు నమూనా టెట్ పరీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకుల పక్షాన డివైఎఫ్ఐ యువజన సంఘం పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో మోడీ యేటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి యేటా డిఎస్సీ వదులుతాయని ఇప్పటికి విడుదల చేయకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత వలసలు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకై రాబోవు రోజులలో డివైఎఫ్ఐ యువజన సంఘం పోరాబాట పడుతుందని, యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పుల్లయ్య, డివైఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ కుమార్, రాజేశ్వరి, ప్రిన్సిపాల్ అనూష పాల్గొన్నారు.

## అంతరాలు లేని సమాజ స్థాపనకు నేతాజీ సిద్ధాంతాలే ప్రత్యామ్నయం



ప్రొద్దుటూరు అర్బన్, జులై 31, ప్రభాతవార్త:

అంతరాలు లేని సమసమాజ స్థాపనకు నేతాజీ సిద్ధాంతాలే ప్రత్యామ్నాయం అని ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుందర రామరాజు పిలుపు ఇచ్చారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఏఐఎఫ్బి ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా విస్తృత సమావేశం జులై 30 తేదీ ,పొద్దుటూరు స్నేహ సేవా సంఘం కార్యాలయంలో అసిరెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ రాయలసీమ జిల్లాల కన్వీనర్ చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి, టియుసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాన్ మస్తాన్ రావు అఖిలభారత అగ్రగామి మహిళా సమితి ఏఐఏఎంఎస్ జిల్లా కన్వీనర్ పులిపాటి రేణుక, జిల్లాకు కన్వీనర్ శంకరమ్మ, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు సుబ్బరాజు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజాసేవకు మారుపేరు మానవతా సంస్థ



రాయచోటి, జులై 31ప్రభాతవార్త:

నిస్వార్థ ప్రజా సేవకు మారుపేరు మానవతా సేవా సంస్థ అని రాయచోటి డివిజనల్ లెవెల్ పంచాయతీ వ్యాపారవేత్త విశ్వనాథరెడ్డిలు కొనియాడారు. మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారి సమావేశం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రతిభా జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే మానవత సంస్థ ప్రజలకు వివిధ రకాలలో సేవలు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అందులో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని సంస్థ తరపున సన్మానించి వారికి చేయూతనివ్వడం ఆదర్శ రైతులను సనా ్మనించి వారికి నగదు ప్రోత్సకాహాలను అందజేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ సమావేశంలో మానవతా సంస్థకు విశ్వనాథరెడ్డి 50 వేల రపాయలు ఆర్థిక సహాయం విరాళంగా ప్రకటించారు. రాయచోటి మండలం బొట్లుచెరువుకు చెందిన మల్లికార్జున, వీరబల్లి మండలం పేదివీడు గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డిలను మానవత గౌరవాధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ బెల్లం లోకనాధ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డిల దాతృత్వంతో మానవత కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సన్మానించి ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు ప్రోత్సకాహాలను అందజేయడం జరిగింది. తమ రైతుల కష్టాలు గుర్తించి ప్రతి నెల ఇద్దరు రైతులను గుర్తించి వారిని సన్మానించి నగదు ప్రోత్సాహకాలను అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. సమావేశంలో మానవత ఛైర్మెన్ అరమాటి శివగంగి రెడ్డి మాట్లాడతూ సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడానికి సభ్యత్వాలే కీలకమని ప్రతి ఒక సభ్యుడు నిర్దేశించిన సమయంలో సభ్యత్వాల నమోదను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అగస్ ్ట నెలలో మానవత సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పాటు స్కూల్ విద్యార్థులకు నైతిక విలువల నేర్పించే అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉపాధ్యక్షులు ఖాదర్‌బాషా, ట్రెజరర్ ద్వారాపాలకరెడ్డి (బాబు), సెంట్రల్ కమిటీ మెంబర్ సహదేవరెడ్డి, మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకటేష్, కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, సలహాదారుడు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా రెడ్ల సంఘాన్ని బలోపేతం చేయాలి

ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, జులై 31ప్రభాతవార్త:

రాజకీయాలు గతీతంగా రెడ్ల ఏకమై సంఘాన్ని బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు కంగలకుంట్ల నరేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రాయచోటి చిత్తూర్ రోడ్డు లయ గార్డెన్‌లో నిర్వహించిన రెడ్ల ఐక్యత సభకు రెడ్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గంగలకుంట నరేష్ కుమార్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల సంఘం ఐక్యత ద్వారా రెడ్డి కార్పొరేషన్ సాధించడం విద్యా ఉద్యోగాలలో ఏడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సాధించడం అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ద్వారా పేద రెడ్లకు విద్య వైద్య పరంగా సహకారం అందిస్తామన్నారు, ఈ ప్రభుత్వం కూడా రెడ్డి కార్పొరేషన్‌కు 3088 కోట్లు కేటాయించారన్నారు. రెడ్డి యువతకు సబ్సిడీ రుణాలు ఇచ్చి దాన్ని ధార యువత స్వయం ఉపాధి పెంపొందించుకునే విధంగా మద్దతుగా ఉండాలని అదేవిధంగా కార్మికులు కర్షకులు రైతులు అత్యధికంగా నిధులు విడుదల చేసి వారికి ఉచితంగా ఏలూరులో విత్తనాలు పంపిణీ చేయాలని తెలియజేశారు, రాజకీయాలకు అతీతంగా రెడ్లు ఏకమై ఇతర కులాలను గౌరవించుకుంటూ మన పాలంలోనే పేదలను ఆదుకుంటూ వారికి అభివృద్ధికి ఆర్థికంగా ఉన్న రెడ్ లో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా పాల్గొన్నారు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భయపరెడ్డి కార్యనిర్వక కార్యదర్శి రమణారెడ్డి ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి సాంబశివరెడ్డి సహాయక కార్యదర్శి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్ల సంఘం పోరాటాలతోనే ప్రభుత్వాలు ఎడ్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు అంతేకాకుండా పేద రెడ్ల కుటుంబానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు, మీ అందరి సహకారం ఉంటే ఆంధ్రప్రదేశ్ రెడ్ల సంఘ ఐక్యత మరింత బలపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కసిరెడ్డి వెంకట శివారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి చీపాటి శ్రీనివాస్ రెడ్డి చిన్నపరెడ్డి జనార్దన్ రెడ్డి రమణారెడ్డి దేవి రెడ్డి నరసింహారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చిదంబ రెడ్డి నరసింహారెడ్డి నాగిరెడ్డి తొలి శ్రీనాథ్ రెడ్డి వెంకటరమణారెడ్డి మరియు రెడ్ల కులస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగుతున్న నిరసన దీక్షలు

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



ఈ వర్షాకాల పార్లమెం టు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెం టులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మరియు జులై 3న హైదరాబాదు పరేడ్ మైదానంలో ఎమ్మార్పీఎస్ నాయకులపై బీజేపీ నాయకులు జరిపిన దాడిని ఖండిస్తూ ఆదివారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం ఆవర ణలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జంగాల మునిస్వామి, యువసేన అధ్యక్షులు ముద్దనూరు హరికృష్ణ నేతృత్వంలో నిరసన దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 8 సంవత్సరాలు గడిచినా చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, వెంకట సుబ్బయ్య, చింతాకు రాముడు, రాజశేఖర్, శివరాం, చెన్నప్ప, అంబవరం గంగులయ్య తదితరులు పాల్గొన్నారు. సంఘీభావం మద్రి ప్రకాశం, పెద్దపసుపుల వెంకట సుబ్బయ్య, వై.సుబ్బరాయుడులు తెలిపారు.

## గౌతమ బుద్ధడు

గౌతమ బుద్ధుడి అసలు పేరు సిద్ధార్థుడు. ఇతడు కపిలవస్తు రాజ్యానికి చెందిన శాక్య వంశీయుడు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి (మహామాయ),సిద్ధార్థుడు క్రీ.పూ. 563లోప్రస్తుత నేపాల్‌లోని లుంబినీవనంలోజన్మించాడు.తల్లి మరణం తో సవతి తల్లి ప్రజాపతి గౌతమి వద్ద పెరిగాడు. చిన్న తనంలోనే ఆధ్యాత్మిక చింతనలను అలవర్చుకున్నాడు. 19వ ఏట యశోధరను వివాహం చేసుకున్నాడు. వీరి కుమారుడు రాహులుడు. సిద్ధార్థుడు ఒక రోజు కపిలవస్తు నగరంలో పర్యటిస్తుండ గా వృద్ధుడు,వ్యాధి గ్రస్తుడు, మృతదేహం, సన్యాసుడానిచూశాడు.ఈ నాలుగు దృశ్యా లు అతడి ఆలోచనలో మార్పు తీసుకు వచ్చాయి. మొదటి మూడు దృశ్యాలవల్ల జీవితం దుఃఖం లేని జీవితాన్ని సాధిం చడం ఎలా? అని తెలుసుకోవడానికి 29వ ఏట ఇంటి నంచి వెళ్లిపోయాడు. సత్యాన్ని అన్వేషిస్తూ ఇల్లు వదిలి వెళ్లిన వారిని పరివ్రాజకుడు అంటారు.

### బోధనలు

బుద్ధుడి బోధనలు లేదా బౌద్ధమత సిద్ధాం తాలను ఆర్యసత్యాలు అంటారు.గౌతమ బుద్ధుడు నాలుగు ప్రధాన సిద్ధాంతాలను ప్రబోధించాడు.
1.ఈప్రపంచం మొత్తం దుఃఖ మయం (దుఃఖ)2.దుఃఖానికి కారణం కోరికలు (సముదయ)3.దుఃఖం పోవాలంటే కోరికలు నశించాలి(నిరోధ)
4.కోరికలు నశించడానికి అష్టాంగ మార్గాన్ని అనుసరించాలి (మార్గ)

వేదాలు ప్రామాణికంకాదని, యజ'యాగాల వల్ల మోక్షంరాదని, కుల మతభేదాలు పాటిం చరాదని,జీవహింసచేయకూడదని, అసత్యం మాట్లాడ వద్దని, అవినీతికి పాల్పడరాదని, ఇతరుల ఆస్తినిస్వాధీనం చేసుకోకూడదని బుద్ధుడు బోధించాడు.

# నేరాల గుట్టు విప్పే ఫోరెన్సిక్





రోజూ పత్రికలు, టివిల్లో వార్తలెన్నో మనం చూస్తున్నాం. ఎన్నో ట్విస్టులు.. మరెన్నో సందేహాలు.. వీటన్నింటికి సమాధానమే ఫోరెన్సిక్ సైన్స్. ప్రపంచవ్యాప్తంగా నేరాలు, ఆర్థిక మోసాలు ఎక్కువయ్యాయి. మన దేశంలోను వీటి సంఖ్య తక్కువేమీ కాదు. అయితే చాలా సందర్భాల్లో పోలీసు విచారణలో లైంగిక దాడి, హత్యకు కారకులు దొరకడం లేదు. ఎన్నో కేసులు మిస్టరీగానే మిగిలి పోతున్నాయి. అసలు నేరగాళ్లను గుర్తించడానికి ప్రత్యేక నైపుణ్యాలున్న వ్యక్తులపై ఆధారపడడం తప్పని సర్వత్రతోంది. ఆధారాలు అన్వేషించి, అసలు దోషుల గుట్టు విప్పడానికి ఆవిర్భవించిందే ఫోరెన్సిక్ సైన్స్. ఫోరెన్సిక్ సైన్స్ అంటే కేవలం హంతకులను గుర్తించే శాస్త్రమే కాదు. మోసగాళ్లను పట్టించే దివ్యాస్త్రం కూడా. అగ్నిప్రమాదాలు, ఫోర్జరీ సంతకాలు, మార్ఫింగ్, సైబర్ నేరాలు.. ప్రతిదీ ఫోరెన్సిక్‌తో ముడిపడి ఉన్నదే. ఈ రంగంలో కెరియర్ అవకాశాలు విస్తురిస్తున్నాయి. ఇందుకు డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిల్లో పలు కోర్సులు ఆవిర్భవించాయి. కేవలం ఈ తహ కోర్సులు అందించడానికి ప్రత్యేకం ఒక విశ్వవిద్యాలయ ఏర్పడింది. ఫోరెన్సిక్ సైన్స్‌పై ఆసక్తి ఉన్నవాళ్లు డిగ్రీ నుంచే ఈ కోర్సును చదువవచ్చు. సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ చదివిన విద్యార్థులు బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. సైన్స్ సబ్జెక్టులో డిగ్రీ పూర్తి చేసినవారు ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో చేరడానికి అర్హులు. పీజీ అనంతరం పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి. అలాగే పలు సంస్థలు సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించడం, లభ్యమైన సమాచారాన్ని విశ్లేషించి అసలు దోషి ఎవరో నిర్ధారించడం ఫోరెన్సిక్ నిపుణుల కర్తవ్యం. కొన్నిసార్లు ఎలాంటి ఆధారాలూ లభించవ్వ. తర్కాన్ని ఉపయోగించి, పలు కోణాల్లో ఆలోచించి దోషిని గుర్తించడం పెద్ద సవాల్‌గా మారుతుంది. ఫోరెన్సిక్ సైన్స్‌లో అంతర్గతంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెడిసిన్, సైకాలజీ, స్టాటిస్టిక్స్.. ఇలా పలు సబ్జెక్టులు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఫోరెన్సిక్ సైన్స్‌లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందుకు తగినట్లుగానే మనదేశం సన్నద్ధ మవ్వతోంది. కేవలం ఈ రంగంలో అధ్యయనం కోసమే గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటయింది. మనదేశంలో ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులకు ఈ విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమైన సంస్థగా చెప్పుకోవచ్చు.

ఆడియో టేపుల్లో గొంతును విశ్లేషించడానికి ఫోరెన్సిక్ స్పీచ్ సైన్స్ ఉపయోగపడుతుంది. స్పెక్ట్రోగ్రామ్స్‌పై వాయిస్ శాంపిల్స్ ఉపయోగించి సులువ్వగానే ఆ గొంతు ఎవరిదో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ – మైసూర్ సంస్థ ఫోరెన్సిక్ స్పీచ్ సైన్సెస్, ఫోరెన్సిక్ అకౌంటింగ్ కోర్సులు అందిస్తోంది. ఫోరెన్సిక్ అకౌంటింగ్ ద్వారా ఆర్థిక నేరగాళ్లను గుర్తించడం సాధ్యమవ్వతుంది.

పాఠ్యాంశాల ద్వారా ఈ విభాగానికి సంబంధించిన సాంకేతిక నైపుణ్యాలను తెలుసుకోవచ్చు. అయితే వాస్తవ పరిస్థితిని నిశితంగా గమనించినప్పుడే ఏవైనా ఆధారాలు లభిస్తాయి. ఉన్న సమాచారాన్ని భిన్న కోణాల్లో విశ్లేషించడం, తర్కం, ఆప్టిట్యూడ్‌లతో మరింతగా రాణించవచ్చు. అకడమిక్ పరిజా'నంతో పాటు సైన్స్‌కు చెందిన విభాగాల్లో అవగాహన ఉన్నవాళ్లు మరింత సమర్థంగా రాణించడం సులువవ్వతుంది. సునిశిత పరిశీలన, విశ్లేషణ సామర్థ్యం ఈ రెండూ ఎంతో ముఖ్యం. కొన్నిసార్లు ఇతర విభాగాలకు చెందిన నిపుణులతో కలిస పనిచేయాల్సి వస్తుంది. అప్పుడప్పుడు అవ్వట్‌డోర్ పని కూడా తప్పదు. సైన్స్ అంటే ఆసక్తి, గణితంలో ప్రావీణ్యం, సమాచారాన్ని విశ్లేషించగలగడం, లోతుగా ఆలోచించడం, వాస్తవానికి దగ్గరగా ఊహించడం, తర్కం, సునిశిత పరిశీలన ఉన్నవాళ్లు ఈ కోర్సులో రాణించడానికి అవకాశాలు ఉన్నాయి.

అభ్యర్థి చదువ్వకున్న కోర్సును బట్టి ఫోరెన్సిక్ పాథాలజిస్ట్, క్రైమ్ ల్యాబొరేటరీ అనలిస్ట్, ఫోరెన్సిక్ ఇంజినీర్, ఫోరెన్సిక్ ఆర్కిటెక్ట్, ఫోరెన్సిక్ వెటర్నీరీ సర్జన్, వైల్డ్ లైఫ్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్, ఫోరెన్సిక్ సైకియాట్రిస్ట్, ఫోరెన్సిక్ టాక్సికాలజిస్ట్, ఫోరెన్సిక్ అడోంటాలజిస్ట్, ఫోరెన్సిక్ సెరోలజిస్ట్.. తదితర హోదాల్లో ఫోరెన్సిక్ నిపుణులు బాధ్యతలు నిర్వర్తిసారు.

ప్రభుత్వ ప్రైవేటు ఏజెన్సీలు, ఆసుపత్రులు, ల్యాబొరేటరీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఎంచుకున్న స్పెషలైజేషన్‌పై అవకాశాలు ఆధారపడి ఉంటాయి. కొన్ని కార్పొరేట్ సంస్థలు ఫోరెన్సిక్ నిపుణులను డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకుంటున్నాయి. యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్, మాస్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వంటి విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి. సెం ట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఇంటెలిజెన్స్ బ్యూరో, పోలీస్ శాఖల్లో ఫోరెన్సిక్ ఉద్యోగాలు ఉంటాయి. ఫ్రీలాన స్ర్‌గా రాణించడానికి రాష్ట్రానికి చెందిన ఫోరెన్సిక్ విభాగం నుంచి సర్టిఫికేషన్ తీసుకోవాలి. ఫోరెన్సిక్ టాక్సికాలజీ, ఫోరెన్సిక్ బయాలజీ, క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ విభాగాల్లో ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు.

## డీవైఎఫ్‌ఐ నమూనా టెట్ పరీక్ష విజయవంతం

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నమూనా టెట్ పరీక్షను ఘనంగా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్, డీవైఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షుడు ఎలయ్య తెలిపారు. అనంతరం స్థానిక సాయిపరమేశ్వర జూ॥కాలేజీలో ప్రశ్నాపత్రాలను మాజీ డీవైఎఫ్‌ఐ నాయకులు శివనారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్‌ఐ ఉద్యోగ ఉపాధి కల్పన కోసం నిరుద్యోగుల పక్షాన సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. సేవా కార్యక్రమాలు, ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తూ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టెట్ పరీక్ష నిర్వహిస్తున్నదని దానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జమ్మలమడుగులో 73 మంది అభ్యర్థులు రాయడం జరిగిందన్నారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నమూనా టెట్ చాలా వరకు ఉపయోగపడుతుందన్నారు. పరీక్ష పేపర్‌ను ప్రతిభ గల వారి చేత తయారు చేయించడం జరిగిందన్నారు. సమావేశం లో సీఐటీయూ నాయకులు విజయ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్యశిబిరం వినియోగించుకోండి

కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:



కడప నగరం చెన్నూరు బస్టాండు వద్ద ఉన్న శ్రీరామకృష్ణ సమాజం (పాత గ్రంథాలయం)లో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నగర ప్రజలు ఉపయోగించుకోవాలని యూఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఏ రఫీక్‌ఖాన్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ రాయల్ కరీముల్లా అన్నారు. ప్రతి శనివారం సాయంత్రం 6 గంటల నుంచి8 గంటల వరకు కెన్ట్, హేమో అసోసియేషన్ వారు శ్రీ రామకృష్ణ సమాజం ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత హోమియో శిబిరం నిర్వహించడం సంతోషదాయకమని ప్రజలు తమకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా హోమియో మందులతో వాటిని నివారణ చేయవచ్చని హోమియో నిపుణులు డా.ప్రసాద్‌శెట్టి, శ్రీరామకృష్ణ మఠం స్వామి సదానంద మహరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, లక్ష్మీనరసయ్య, నరసింహులు, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్



కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:

కడప నగరం ముస్లిం అనాథ పిల్లల ఆశ్రమంలో ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకలలో భాగంగా టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీఎస్ నాసిర్ అలీ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహరం నెల ముస్లింలకు ఇస్లామిక్ నూతన సంవత్సరమని అనాథ పిల్లల ఆశ్రమం నందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలు ఆరోగ్యవంతులుగా, సిరి సంపదలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐయూఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అలీ షేర్, అల్లాబకాష్, రాఘవ, అమ్మోరు యూనుస్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖకే వన్నె తెచ్చిన రామచంద్రారెడ్డి

– విశ్రాంత న్యాయమూర్తి కృష్ణప్ప

తంబళ్లపల్లె, జూలై 31 ప్రభాతవార్త :



తంబళ్లపల్లి మండలంలో తపాలా శాఖకే వన్నె తెచ్చిన రామచంద్రారెడ్డి పదవీ విరమణ చేయడం బాధగా ఉందని విశ్రాంత న్యాయమూర్తి కృష్ణప్ప తెలిపారు. ఆదివారం తంబళ్లపల్లె జూనియర్ కళాశాలలో పంచాలమర్రి పోస్టుమాస్టర్ రామచంద్రారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి డివిజన్ ఏఎస్‌పీ విద్యావతి మాట్లాడుతూ తంబళ్లపల్లి ప్రాంతంలో రామచంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మారుమూల ప్రాంతమైనా ఇంతవరకు ఎలాంటి సమస్య లేకుండా విధి నిర్వహణ చేసిన రామచంద్రారెడ్డి అందరికీ ఆదర్శనీయమన్నారు. వక్తలు మాట్లాడుతూ రామచంద్రారెడ్డి తన విధి నిర్వహణతో పాటు ప్రతి నిరుపేద విద్యార్థి చదువుకోవాలనే ఆకాంక్షతో జూనియర్ కళాశాల అభివృద్ధికి బాటలు వేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించారని తెలిపారు. అదే విధంగా వృత్తి ధర్మంతో పాటు ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెంపొందించడానికి పలు చోట్ల ఆలయాల నిర్మాణాలకు సహకరించి అభివృద్ధి చెందడానికి కృషి చేసినట్లు తెలిపారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేను తొలిగా వృత్తికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి విద్యార్థి చదువుకోవాలని నాలో ఆకాంక్ష, అదే విధంగా దైవచింతన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రామచంద్రారెడ్డి, అమరావతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, మండలంలోనఇ తపాలాశాఖ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గువ్వల చెరువులో రూ.90 వేలు చోరీ

రామాపురం, జూలై 31ప్రభాతవార్త:

మండలంలోని గువ్వలచెరువు కస్పాలోని ఉర్దూ స్కూల్ పక్కన సయ్యద్ రబియా ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున చోరీ గుర్తు తెలియని వ్యక్తులు చోరి చేసినట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సయ్యద్ రబియ భర్త మూడేళ్ల క్రితం బతుకుతెరువు కోసం కువైట్‌కు వెళ్లారని ఆమె తమ పిల్లలు మిద్దెపై ని ద్రిస్తున్నారని తమ కుమారుడు చిన్నవాడు నీరు తాగేదానికి అమ్మను పిలవగా ఇంటిలో ఆ సమయంలో ఇంట్లోకి వచ్చి చూడగా అప్పటికే రెండు బీరువాలు తెలిసి అందులో ఉన్న ఐదు గ్రాములు బంగారు కమ్మలు, మూడు గ్రాములు సంబంధించిన మూడు ఉంగరాలు బీరువాలో ఉన్న 60 వేలు డబ్బులో రోచీ చేసినట్లు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కౌన్సిలరు భార్గవికి పరామర్శ

పులివెందుల రూరల్, జూలై 31, ప్రభాతవార్త :



పులివెందులలో 22వ వార్డు కౌన్సిలరు భార్గవిని ఆదివా రం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛై ర్మన్ వరప్రసాద్‌లు పరామర్శించారు. కౌన్సిలరు భార్గవి ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటోంది. విషయం తెలుసుకున్న వారు ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నాయకుడు సి.కె.వెంకనాథరెడ్డి పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తే బిజెపికి పతనం తప్పదు

రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త



మాదిగలను మోసం చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి పతనం తప్పదని ఉమ్మడి జిల్లాల ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ వెలగచర్ల శివయ్యమాదిగ అన్నారు. రాజంపేటలో ఎస్సిల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ చేపట్టిన దీక్షలు 12వ రోజుకు చేరుకొన్నాయి. ఈ దీక్షల్లో మదనపల్లె పెంచలయ్య, మందా శివయ్య, నరసింహులు, ఆదెయ్య, సాయి వెంకటేశ్, సుబ్రమణ్యం, శేఖర్‌లు దీక్షల్లో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణ చేయకపోవడం మోసపూరితమన్నారు. వెంటనే వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.

## సిపిఐ మహాసభను జయప్రదం చేయాలి

రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త



ఈనెల 12న జరిగే అన్నమయ్య జిల్లా సిపిఐ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి ఎంఎస్ రాయుడు కోరారు. ఆదివారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మొదటిసారిగా అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న మహాసభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి చంద్ర, కాటంశెట్టి వెంకటయ్య, ఖాజా, మునిస్వామి పాల్గొన్నారు.

## డీలర్ మంచింటి పాపిరెడ్డి సేవలు మరువలేనివి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథ రెడ్డిలు

చిన్నమండెం, జూలై 31ప్రభాతవార్త:

డీలర్ పాపిరెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం చాకిబండ గ్రామం దేవరవాండ్లపల్లెలో డీలర్ మంచింటి పాపిరెడ్డి దశదిన కర్మకాండ కార్యక్రమంలో భాగంగా శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు పాపిరెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, పార్టీకి చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీరాములు, మాజీ ఎంపిటిసి వెంకట్రామిరెడ్డి, మహమ్మద్, చిన్నపాపిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, సంబేపల్లి మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమణ, శ్రీను, రామాంజులురెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.

## చెన్నవరం శివార్లలో 15 మంది జూదరులను అరెస్టు

గోపవరం, జులై 31 ప్రభాతవార్త ;



మండలంలోని చెన్నవరం గ్రామానికి సమీపంలో ఆదివారం తెల్లవారు జామున పోలీసులు జరిపిన దాడిలో 15 మంది జూదరులు పట్టుబడినట్లు రూరల్ సిఐ హనుమంతు నాయక్ తెలిపారు, స్దానికి రూరల్ పోలీసు స్టేషన్‌లో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించరు, అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టుబడిన వారి వద్దనుంచి రూ, 3,87,830-00 సొమ్మును స్వాదీనం చుసుకొన్నామన్నారు, అదే విదంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు చేపడతామన్నారు,

## కార్యకర్త మోహన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్‌లు

చిన్నమండెం, జూలై 31ప్రభాతవార్త:

చిన్నమండెం మండలం చాకిబండ గ్రామం కురవపల్లెకు చెందిన వైఎస్సార్ సిపి కార్యకర్త మోహన్ ఇటీవల గుండెజబ్బుతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం మోహన్‌ను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథ రెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యంగా ఉండి త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలని వారు ఆకాంక్షించారు.

## హర్‌ఘర్ తిరంగా విజయవంతం చేయండి

– ఎంపీడీవో వెంకటరత్నం

తంబళ్లపల్లి, జూలై 31 ప్రభాతవార్త :



తంబళ్లపల్లి మండలంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరత్నం పిలుపునిచ్చారు. ఈ విషయమై ఆయన కార్యక్రమం విజయవంతానికి సంబంధిత శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. ఆగస్టు 1వ తేదీన సచివాలయాల పరిధిలో హర్ ఘర్ తిరంగాపై అవగాహన, 2వ తేదీన జాతీయ పతాక సృష్టికర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు, 3వ తేదీన స్వాతంత్ర సమర యోధుల ప్రత్యేక సెమినార్లు, 4న విద్యా సంస్థల విద్యార్థులకు దేశభక్తి గేయాలపై పోటీలు, 5న దేశభక్తి పూరిత డ్రామా ఏక పాత్రాభినయాల నిర్వహణ, దేశభక్తి అంశంపై ఎగ్జిబిషన్లు, 7న ఊరేగింపులు, 8న డ్రాయింగ్, పెయింటింగ్, డిబేట్స్, 9న దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, 10న పోస్టర్ మేకింగ్, 11న హెరిటేజ్‌వాక్, 12న క్రీడా పోటీలు, 13న జాతీయ జెండాతో సెల్ఫీ, చిన్నారులు, కళాకారులు, ప్రజలతో జాతీయ జెండా ప్రదర్శన, 14న స్వాతంత్ర సమరయోధుల ఇంటికి నడక, ఆ కుటుంబ సభ్యులకు సన్మానం, 15న జాతీయ జెండా ఆవిష్కరణ, పాదయాత్రలు మరియు ఫ్లాగ్ మార్చిలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కింద ప్రతి ఇంటి, కార్యాలయం, భవనం, విద్యాలయాలపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని, ఇందుకు జాతీయ జెండాలను సరఫరా చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల, కళాశాల, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను భాగస్వాములను చేయాల్సి వుందన్నారు.

## తగ్గుతున్న టమోటా ధరలు

పెరుగుతున్న పట్టుగూళ్ళ ధరలు

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



టమోటా ధరలు రోజు రోజుకు తగ్గుతుండగా పట్టుగూ ళ్ళ ధరలు మాత్రం రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఆదివారం టమోటా మార్కెట్‌యార్డులో మొదటిరకం పదికేజీల టమోటా బాక్స్ రూ.114నుంచి 128వరకు ధరలు పలికాయి. రెండవ రకం రూ.84నుంచి 92ల వరకు ధర పలికింది. దిగుబడి తక్కువుగా ఉన్నా ధరలు మాత్రం పతనదశకు చేరుకోవడంతో టమోటా రైతులు భారీగా నష్టపోతున్నారు. ఒక పట్టుగూళ్ళ ధరలు కిలో రూ.532నుంచి 583 వరకు ధరలు పలికాయి. పట్టుగూళ్ళ మార్కెట్‌కు పట్టుగూళ్ళ దిగుబడి తక్కువుగా ఉండడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ధరలు పెరగడంతో మల్బరీ రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. టమోటాకు గిట్టుబాటుధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్‌లో కిలో టమోటా రూ.10లు పలుకుతుండడం వల్ల ఎక్కువుగా నష్టాలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, జులై 31 ప్రభాతవార్త :



మిట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఇటీవల జరిగిన ఎ,బి, సర్టిఫికెట్ పరీక్షల్లో ఎన్‌సిసి విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ కళాశాల నందు 27మంది ఎన్‌సిసి విద్యార్థులు క్యాడెట్స్ పరీక్షలు రాయగా ఇందులో 19మంది ఏ,బి 8మంది పాసు అయినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తినా దెళ్ళ, ప్రిన్సిపాల్, ఎన్‌సిసి అధికారి అభినందించారు.

## అత్యవసరం సేవలకు సేవా వాహనం

వాల్మీకిపురం, జులై 31:ప్రభాతవార్త



అత్యవసర అనారోగ్య సేవలకు వాల్మీకిపురం మానవత స్వచ్ఛంద్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వాహనంను ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ప్రారంభించారు. స్థానిక పట్టణానికి చెందిన కీ.శే. పల్లవోలు రాజారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామకృష్ణా రెడ్డి ఓమిని కారు వాహనంను మావనత సేవా సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఎంతో మంచి సేవా కార్యక్రమాలు చేపడుతుందని ప్రశంసించారు. ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథంతో సేవలు మెరుగుగా వున్నాయి. ఇప్పుడు అనారోగ్య అత్యవసరం సేవలతో ముందుకు రావడం ఎంతో సంతోషదాయకం అని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు జె.కృష్ణమూర్తి, భగవాన్ సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు బిడ్డల కేశవ రెడ్డి, సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సారధి, మురళి మోహన్, పివి నారాయణ, నీళ్ల భాస్కర్, రమణీ, ఆనంద శెట్టి, గాండ్ల రమేష్, రాయుడు, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆషాడమాసం-ప్రారంభమైన వివాహాలు

శ్రావణమాసమంతా పెళ్ళిళ్ళు, పూజలతో కళకళ

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త:



ఆషాడమాసం ముగిసి శ్రావణమాసం రావడంతో గ్రామాల్లో, పట్టణాల్లో పెళ్ళిళ్ళ సందడి నెలకొంది. శ్రావణమాసమంతా ఉపవాసాలతో ఓ వైపు పూజలు నిర్వహిస్తుండగా మరో వైపు పెళ్ళిళ్ళతో పట్టణాలు, గ్రామాలు కళకళలాడుతున్నాయి. జులై 31నుంచి ఆగస్టు 1, 3, 5,6,7,8,10,11,12,13,16,17,20,21వ తేదీల్లో అత్యధికంగా శుభముహుర్తాలు ఉండడంతో పెళ్ళిళ్ళు ఎక్కువుగా జరగనున్నాయి. శ్రావణమాసం ముగింపు తరువాత నాలుగు నెలలు పాటు ముహుర్తాలు లేవు. ఈనెలలో 6వ తేది అధికంగా ముహుర్తాలు ఉన్నట్లు పురోహితులు చెబుతున్నారు. ఆషాడమాసమంతా పెళ్ళిళ్ళు లేక విస్తుపోయిన కళ్యాణ మండపాలు ఒక్కసారిగా కళకళలాడుతున్నాయి. శ్రావణమాసం తరువాత కార్తీక మాసంలో అరకొరకగా ముహుర్తాలు తక్కువుగా ఉన్నాయి. ఇక వచ్చే ఏడాది మాఘమాసంలోనే అత్యధికంగా పెళ్ళిళ్ళు ఉన్నట్లు పురోహితులు చెబుతున్నారు.

## అన్నమయ్య జిల్లా రెడ్ల సంఘం అధ్యక్షునిగా చీపాటి శ్రీనివాసులురెడ్డి



రాయచోటి రూరల్, జూలై 31ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రెడ్ల సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసుని లయ గార్డెన్స్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా రెడ్ల ఐక్యతకు అందరం కృషి చేద్దామని అందరం కలిసి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గంగలకుంట్ల నరేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లయ గార్డెన్లో రెడ్ల అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కుడుముల రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా రెడ్ల కూడా పేదవారు ఉన్నారని వారందరి కోసం కృషి చేయాలన్నారు. అలాగే నిరుపేద కుటుంబం గుర్తించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దుతామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం చీపాటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు మరికొంతమందిని కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, చిన్న రెడ్డి, సిబి సుబ్బారెడ్డి, రాజారెడ్డి, తులసి రెడ్డి, అర్చన విద్యా సంస్థల డైరెక్టర్ మదనమోహన్ రెడ్డి, మడతాటి నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, శివారెడ్డిలు పాల్గొన్నారు.

## 11వరోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



మాదిగలను మోసం చేసిన రాజకీయ పార్టీలు కనుమరుగు కావడం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అన్నారు. మదనపల్లె పట్టణం బెంగుళూరు రోడ్డులోని తహశీల్దార్ కార్యాలయం ముందు 11 రోజులుగా చేపడుతున్న రిలే దీక్షలు ఆదివారం కూడా కొనసాగాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు బసినికొండకు చెందిన శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ రిలేదీక్షలుకొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చట్టబద్ధత కల్పించకుంటే తీవ్ర పరిణామం చూడాల్సి వస్తుందని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రప్ప, నరసింహులు, మిల్క్‌బాషా, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం కూపన్లు పంపిణీ

కురబలకోట, జులై 31 ప్రభాతవార్త :



ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేసే పిఎంజికెవై ఉచిత బియ్యం పొందడానికి కార్డుదారులకు వాలంటీర్లు కూపన్లును పంపిణీ చేస్తున్నారు. మండలంలోని 30చౌకదుకాణాల పరిధిలోని కార్డుదారులకు రెండు రోజుల నుంచి కూపన్లును పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. కూపన్లు తీసుకొన్న వారు చౌకదుకాణాల్లో ఆగస్టు 1నుంచి మధ్యాహ్నం 3గంటల నుంచి ఉచిత బియ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఉచిత బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకొన్నట్లు ఆయన తెలిపారు.

## తాగునీటి ట్యాంకులో నీరు కలుషితం

రామసముద్రం, జులై 31 ప్రభాతవార్త :

మండలంలోని కాప్పల్లె పంచాయితీ భైరాజుపల్లె గ్రామంలో తాగునీటి ట్యాంక్‌పైన పిచ్చిమొక్కలు మొలిసాయి. దీంతో తాగునీటి ట్యాంకులోని నీరు కలుషితం అవుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. తాగునీటిపైన పిచ్చిమొక్కలు, తీగలు బాగా అలుముకొన్నాయని దీని ద్వారా ట్యాంకులోనికి కప్పలు, పురుగులు, క్రిమికీటకాలు ప్రవేశించి తాగునీరు కలుషితం అవుతున్నాయన్నారుర. ఆనీరు గ్రామస్థులు తాగి రోగాల బారిన పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై పంచాయితీ అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పిచ్చిమొక్కలు తొలగించి నీరు కలుషితం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సౌత్‌జోన్ జట్టుకు వాల్మీకిపురం క్రీడాకారిణి

వాల్మీకిపురం, జులై 31 :ప్రభాతవార్త



అండర్'-19 బాలికల సౌత్‌జోన్(చిత్తూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం) జట్టులో వాల్మీకిపురం క్రీడాకారిణి ఎం.రుక్సర్ తబ్సుం ఎంపికయినట్లు జిల్లా అసోషియేషన్ కోచ్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. వెంకటగిరిలో ఈనెల 20తేదీ నుంచి 25వరకు జరిగిన అంతర్ జిల్లా బాలికల పోటీలలో వాల్మీకిపురం సబ్ సెంటర్ జివిఎస్‌సి క్రీడాకారిణి అత్యంత ప్రతిభ కనబరిచింది. ఆగష్టు 2వ తేదీ నుంచి 7వతేదీ వరకు గుంటూరులో జరుగు సౌత్ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. క్రీడాకారిణి ఎంపిక పట్ల అసోషియేషన్ జిల్లా కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చిన్ని అసోషియేషన్ సభ్యులు శ్రీధర్ కుమార్, మ్యాచ్ నిర్వాహకులు సునీల్ కుమార్, నజీర్ అహ్మద్, విసిసిసభ్యులు శ్రీధర్ కుమార్, భరత్, సాహీద్ హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలైనా పణంగా పెడతాం

– వేటా మల్లికార్జున

తంబళ్లపల్లె, జూలై 31 ప్రభాతవార్త :



మాదిగ సోదరుల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలైనా పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి వేటా మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం మండల అధ్యక్షుడు భాస్కర్ ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వారం రోజులుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం చేస్తున్న నిరసన దీక్షతో ప్రభుత్వం దిగి రాకపోతే నిరాహార దీక్షకైనా సిద్ధపడి వర్గీకరణ సాధించేంత వరకు పట్టు వదలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, నాగమల్లయ్య, జగదీష్, గోపిదిన్నె, మల్లికార్జున, అంజి, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెడ్లసంఘంచే కోఆప్షన్ సభ్యురాలుకు సన్మానం

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :

మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు శారదారెడ్డిని ఆదివారం రెడ్లసంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో రెడ్లసంఘం వారు నిర్వహించిన కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలును సన్మానం చేసినట్లు తెలిపారు. వార్డులో ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వేగవంతానికి కృషి చేసినందుకు గానూ ఆమెను సన్మానించినట్లు రెడ్లసంఘం నాయకులు తెలిపారు.

## రాష్ట్రంలో కమ్యూనిస్టుల పోరాటాలతోనే నీళ్ల ప్రాజెక్టులు వచ్చాయి

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

బి.కొత్తకోట, జూలై 31 ప్రభాతవార్త :



రాష్ట్రంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ఫలితంగానే పాలకులు సాగు, తాగునీటి ప్రాజెక్టులను, ప్రభుత్వాలు ఏర్పాటు చేశారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరప్ప చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 5వ మహాసభలు బి.కొత్తకోట మండల కేంద్రంలో జరిగాయి. ఆదివారం ఉదయం జ్యోతిచౌక్ నందు ఆ పార్టీ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బెంగళూరు రోడ్డు మీదుగా బీసీ కాలనీలోని షాదీమహల్ వరకు ర్యాలీగా చేరుకుని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు నరేంద్రమోడీ విదేశాల్లో లక్షల కోట్ల నల్లడబ్బు ఉన్నాయని, వాటిని తీసుకొచ్చి ప్రతి ఇంటికి రూ.15 లక్షలు అకౌంట్‌లో వేస్తామని మోడీ అన్నారని, 11 కోట్ల మంది వలస కార్మికులు లాక్‌డౌన్‌లో చనిపోయారని, ప్రభుత్వం వారిని ఆదుకున్న పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప, ఎస్.స లీంబాషా, పి.జవహర్‌బాబు, ఎస్.బషీర్‌ఖాన్, షమీవుల్లా, అంజనప్ప, ఎం.అష్ర ఫ్‌అలీ, తంబయ్యశెట్టి, ఆనంద, శంకర, నారాయణ, ఆసియా, శివమ్మ, రమేష్, గంగులప్ప, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి సత్కారం

బద్వేలు అర్బన్, జూలై 31 ప్రభాతవార్త :



పట్టణంలో ఆదివారం సువస్త్ర మెగా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి వాసవీ అపార్ట్‌మెంట్ సెక్రటరి తుమ్మలపెంట సురేష్ బాబు కుటుంబ సభ్యులు అపార్ట్‌మెంట్‌లోని తమ స్వగృహానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యం అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు కూడా అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. అనంతరం అపార్ట్‌మెంట్‌లోని పలువురు ఆర్యవైశ్యులతో ప్రేమ, ఆప్యాయతగా అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సత్యా టౌన్‌షిప్ అధినేత ఎస్.వి.సుబ్బారావు, బి.మఠం ఎంపిపి వీరనారాయణ రెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మెన్ శ్రీమన్నారాయణ రెడ్డి, డా॥ నేలటూరి వెంకటసుబ్బా రెడ్డి, వెంకటేష్, చింతకుంట కృష్ణమూర్తి, తుమ్మలపెంట జయప్రదాదేవి, అడ్వకేట్ సాయి శరణ్, రామకృష్ణ, సృజన్, పూసలవాడ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ ఖాదర్ వల్లితో పాటు పలువురు అపార్ట్‌మెంటు వాసులు పాల్గొన్నారు.

## 10 వేల పసుపు కొమ్ములతో దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకారం

**2వ తారీఖున వైభవంగా మంగళ గౌరీ వ్రతం**

బద్వేలు అర్బన్, జూలై 31 ప్రభాతవార్త :



పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని 2వ తారీఖు మంగళవారం వేద పండితులు ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కనక దుర్గమ్మ అమ్మవారికి తెల్లవారుజామునే సుప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం 10 వేల పసుపు కొమ్ములతో దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి చంద్రశేఖర్, సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యులు అన్నారు. అలాగే ఉదయం 10 గంటలకు మంగళ గౌరీ వ్రతం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కావున పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ జరగబోవు మంగళగౌరీ వ్రతం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.

## లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం

రాయచోటి, జూలై 31ప్రభాతవార్త:



రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామ పంచాయతీలో గల లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయమని చెన్నముక్కపల్లె గ్రామ సర్పంచ్ రాయవరం మమత, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డిలు అన్నారు. ఆదివారం వారు లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించి కంటి వైద్య శిబిరానికి వచ్చిన రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు, యర్రావారిపాళెం, కలకడ, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్.పి.కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కంటి ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించడంతో పాటు ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు, మందులు అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు సుమారు 13 వేల మందికిపైగా పేదలకు ఆపరేషన్లు చేయడం లయన్స్ క్లబ్ చరిత్రలోనే గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి ఛైర్మెన్ వైవిఆర్ స్వరూప గుప్త, మార్కెట్ కమిటి ఛైర్మెన్ లయన్ చెన్నూరు అన్వర్ బాషా, కంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మీ, శశిబిందు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి వృత్యంతర శిక్షణ తరగతులు

రాయచోటి రూరల్, జూలై 31ప్రభాతవార్త:



స్థానిక 108 అన్నమయ్య జిల్లా ఆఫీస్‌లో అత్యవసర పరిస్థితుల్లో 108 సిబ్బంది వ్యవహరించవలసిన విధానాలలో భాగంగా బేసిక్ ఎయిర్వే మేనేజ్మెంట్‌లోని సాంకేతిక టెక్నిక్స్ గురించి వివరించి, రోగుల ప్రాణాలు కాపాడేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి తొందరగా రోగులను ఆసుపత్రులకు తరలించేందుకు చేపటవలసిన చర్యల గురించి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో 108 రాయచోటి డివిజన్ సిబ్బంది, ప్రముఖ ట్రైనర్ సోము, 108 కో ఆర్డినేటర్ అసం శివానందరెడ్డిలు పాల్గొన్నారు.

## ఈఓపిఆర్డీ హసీనా

గోపవరం,జూలై 31 ప్రభాతవార్త ;



మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈఓపిఆర్డీ షేక్ హసీనా అన్నారు, ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అదికారులకు ప్రజలు సహకరించాలన్నారు,తేలిక పాటి వ్యాదులను అశ్రద్ద చేయకూడదన్నారు,కాగా మంగ్ల,గురు,శనివారాలలో గోపవరం సచివాలయంలో ఆదార్ సెంటరు అందుబాటులో ఉంటుందన్నారు,స్పెషల్ డ్రైవ్‌గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. అదే విదంగా సోమ,శుక్ర వారాలలో పారిశుధ్యంపై నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాకి ప్రజలు సహకరించాలన్నారు,ఆయా గ్రామాల కార్యదర్శులు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలన్నారు,

## సీనియర్ న్యాయవాది మృతి

కడప లీగల్, జులై 31, ప్రభాతవార్త:

జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న సీనియర్ న్యాయవాది పెదబల్లి శేఖర్‌రెడ్డి(73) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్య కారణంగా మృతి చెందారు. సీనియర్ న్యాయవాది మృతికి కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కెనెడీలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతి చెందిన పెదబల్లి శేఖర్‌రెడ్డి స్వస్థలం చెన్నూరు మండలం. ఈయన 1979లో న్యాయవాదిగా నమోదు చేసుకొని జిల్లా కోర్టులో క్రిమినల్ అడ్వకేట్‌గా పేరు గడించారు. ఈయన 1998లో సబ్‌కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. సీనియర్ న్యాయవాదిని కోల్పోవడం బాధాకరమని పలువురు న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంతాప సూచికంగా ఆగస్టు 8న జిల్లా కోర్టులో న్యాయవాదులు తమ విధులకు గౌరవ సూచికంగా బహిష్కరించాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సీనియర్ న్యాయవాది మృతికి గౌరవప్రదంగా న్యాయవాదులు విధుల బహిష్కరణకు న్యాయమూర్తులు తమ న్యాయవాద, సిబ్బంది సహకరించాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## మానవతా సేవాసంస్థ అధ్యక్షుడిగా నందకిషోర్‌గౌడ్

రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త



మానవతా స్వచ్ఛంద సంస్థ రాజంపేట నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక సరస్వతి విద్యామందిర్‌లో జరిగింది. మానవతా స్వచ్ఛంధ సంస్థ రాష్ట్ర ప్రతినిధి కాకర్ల రాముడు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నూతన అధ్యక్షుడిగా యెద్దల నందకిషోర్‌గౌడ్, కార్యదర్శిగా యు.పాలకొండ్రాయుడు, కోశాధికారిగా రేవూరి వెంకటేశ్వర్లును ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు అవకాశమిచ్చినవారిని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ తుంగా రమణారెడ్డి, పతకమూరి వెంకటరమణ, పిసిఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు ఎన్.రవీంద్ర, డైరెక్టర్ సురేష్, గంగనపల్లె వెంకటరమణ, ఎన్.చెంగల్‌రావు, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్‌నేత ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు,రెడ్డయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

## కందుకూరు చెరువు మళ్లీ నీటితో మొరవపోతుంది

పెద్దతిప్పసముద్రం, జూలై 31. ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దతిప్ప సముద్రం మండలానికి చెందిన కందుకూరు గ్రామపంచాయతీలో గల వ్యాసరాయ చెరువు నేటితో చెరువు నిండుకుండలా నిండి మొరవ నీటి తో పరవళ్ళు తొక్కుతోంది. ఈ ఏ డాది కాలంలోనే మూడు సార్లు నీటితో మొరువ పోయిందని గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవలే కొద్ది పాటి వర్షాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు గత వారం రోజులుగా నీరు అధికంగా వస్తుంది టి.సదుం. పంచా యతీ లోని చెన్న రాయిని పల్లి సమీపంలో ఉన్న పాపాగ్ని నది ఏరు ద్వారా నీరు చేరి వ్యాసరాయ చెరువు నీటి కుండల నిండుగా నిండి ఆదివారం మొరువ పోతుం ది ముఖ్యంగా జిల్లాలోని అతి పెద్ద చెరువు గల ఈ చెరువు ఈ ఏడాదిలోనే ముచ్చ టగా మూడుసార్లు నీటితో మొరువ పోతుందని ఈ విషయాన్ని గ్రహించిన కందు కూరుతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో ప్రజలు చేరుకొని చెరువు వద్దకు చేరుకొని మొరువకు పూజలు నిర్వహించి ఆనందంతో యువతీ యువకులు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ సరదా సరదాగా కాలక్షేపం చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాలిపేటలో అగ్రవర్ణాల భూఆక్రమణ

రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త

మండలంలోని శాలిపేట గ్రామంలో ఆదివారం భూ ఆక్రమణకు సంబంధించి గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రవర్ణాల కుటుంబానికి చెందిన మామ అల్లుళ్ల 3 రోజుల క్రితం ప్రయత్నించారు. దశాబ్దాలుగా లక్షలు విలువ చేసే ఈ స్థలం గ్రామస్థులు వినియోగించుకొంటున్నారు. ఈ స్థలంపై మామ అల్లుళ్ల కళ్లు పడ్డాయి. గ్రామకంఠం కావడంతో తమదేనంటూ ఆక్రమణకు దిగారు. 3 రోజుల క్రితం గ్రామస్థులు, అగ్రవర్ణాల మధ్య వాగ్వాదం జరిగింది. మరలా ఆదివారం లక్షలు విలువ చేసే స్థలాన్ని కంచె వేసి ఆక్రమించే ప్రయత్నం చేయడంతో గ్రామమంతా ఏకమై అడ్డుకొన్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రెవెన్యూ అధికారులు గ్రామంలో పర్యటించి ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రజా ఉపయోగానికి కేటాయించాలని గ్రామస్థులు కోరారు. లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## 1వ వార్డులో నేడు గడప గడపకు

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణం 1వ వార్డులో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్న వైసీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. అలాగే వార్డులో సమస్యలు తెలుసుకోవడం జరుగుతందన్నారు.

## ఉచిత బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

దువ్వూరు, జులై 31, ప్రభాతవార్త:

దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేద వారికి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబరు నెలల ఉచిత బియ్యం సరఫరా చేస్తారని వాటిని సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దారు రమాకుమారి తెలిపారు. మండలంలోని 36 చౌక దుకాణాల్లో పంపిణీ ఉంటుందన్నారు. ఆగస్టు 1 నుంచి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం చౌకదుకాణాల్లో మధ్యాహ్నం 3 నుంచి పంపిణీ చేస్తారని వాటి కూపన్లు లబ్ధిదారులను గుర్తించి వాలంటీర్ల ద్వారా పంపిణీ చేశామన్నారు. ఉచిత బియ్యం వద్దకు కూపన్లలోని వారే వెళ్లాలన్నారు. కూపన్లు ఉన్న వినియోగదారులు 1వ తేదీ మధ్యాహ్నం నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే కిలో 1 బియ్యంను ఇళ్ల వద్దనే ఎండీయూ ఆపరేటర్లు పంపిణీ చేస్తారన్నారు. ఉచిత బియ్యం మాత్రమే చౌకదుకాణ డీలర్ల వద్దకు వెళ్లి తీసుకోవాలన్నారు. వీఆర్‌ఓల పర్యవేక్షణ ఉంటుందని డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. కార్డులోని ఒక్కో వ్యక్తికి 5కేజీలు బియ్యం మంజూరు చేస్తారన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడి

సుండుపల్లి, జూలై 31ప్రభాతవార్త:



ఎస్ఐ రామకృష్ణ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులత కలిసి ఆదివారం మండలంలోని భాగంపల్లి గ్రామంలోని కుప్పగుట్ట సమీపంలోని పొలాల్లోని నాటు స్థావరాలపై దాడి చేశారు.దాడిలో 200 లీటర్ల నాటు సారాఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రశాంతంగా గ్రూప్ పరీక్షలు

దువ్వూరు, జులై 31, ప్రభాతవార్త:



స్థానిక పుల్లారెడ్డిపేటలోని శ్రీలక్ష్మీ శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-4కు సంబంధించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దారు రమాకుమారి తెలిపారు. పుల్లారెడ్డిపేట పరీక్ష కేంద్రంలో 293 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేశామని, అయితే 127 మంది మాత్రమే హాజరయ్యారని 166 మంది గైర్హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై కేసీ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సివిల్‌రైట్స్ డే

కడప క్రైం, జులై 31, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆయా కాలనీల్లోని ప్రజలకు పౌర హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. ప్రతి నెలా చివరి తేదీన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రజా భక్షకుడు జగన్‌మోహన్‌రెడ్డి

– గద్దె దించకపోతే ఏపీ మరో శ్రీలంక అవుతుంది

– మండల అధ్యక్షుడు సంగటి గంగిరెడ్డి, ఇన్‌ఛార్జి ఎన్.కిశోర్‌రెడ్డి

పెండ్లిమర్రి, జులై 31, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గ పెండ్లిమర్రి మండలం చీమలపెంట గ్రామ పంచాయతీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గంగిరెడ్డి మరియు కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో చీమలపెంట పంచాయతీ సర్పంచి ప్రతాప్‌రెడ్డితో కలిసి బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన అబద్దపు హామీలను, మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు ఓటేశారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి గద్దెనెక్కిన తరువాత ప్రజలపై అన్ని రకాల భారాలను మోపుతూ నిత్యావసర ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర ధరలు ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో నాలుగింతలు పెరిగాయని ఆఖరికి చెత్త మీద కూడా పన్నులు విధించారని ప్రజలకు వివరించారు. ఈసారైనా ప్రజలు మేలుకోకపోతే ఏపీ రాష్ట్రాన్ని మరో శ్రీలంకగా మారుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కర్నాటి చంద్ర ఓబుల్‌రెడ్డి, కడప జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి టి.రామాంజనేయులు, జిల్లా టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి చిలేకాంపల్లి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రాయుడు, మండల ప్రధాన కార్యదర్శి అన్నమయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు రామగంగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు అయ్యవారురెడ్డి, కేపీ నరసింహారెడ్డి, తుమ్మలూరు ఈశ్వర్‌రెడ్డి, గిరపల్లి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అజాద్ నగర్‌లో పెద్ద ఎత్తున టిడిపిలో చేరిక

చింతకొమ్మదిన్నె జూలై:31 ప్రభాతవార్త

మండల పరిదిలోని అజాద్‌నగర్‌లో ఆదివారం కమలాపురం టిడిపి ఇంచార్జి పుత్తా నరసంహారెడ్డి అద్వర్యంలో పెద్దఎత్తున వైకాపా నుండి టిడిపిలో చేరడం జరిగింది.అడవి వెంకట సుబ్బయ్య,చంద్రశేఖర్‌రెడ్డి అద్వర్యంలో దాదాపు 300 మంది టిడిపిలో చేరడం జరిగింది.ఈకార్యక్రమానికి పుత్తా మఖ్యఅతిదిగా హాజరైయ్యరు.పుత్తా రాకతో డప్పు వయిద్యాలతో ఘణస్వాగతం పలికారు. ఈ సందర్బంగా పుత్తా మాట్లాడుతూ అజాద్‌నగర్‌లో పెద్ద సంఖ్యలో వైకాపానుండి టిడిపిలో చేరడం గర్వించ దగ్గ విషయమని అయన అన్నారు.టిడిపికి అదరన పెరుగు తుందన్నారు.టిడిపి అదికారంలోకి వస్తే అజాద్‌నగర్‌ను అన్నిరంగాల్లో అబివృద్ధి చేస్తామని అన్నారు.వైకాపా నుండి టిడిపిలోకి చేరిన అజాద్‌నగర్ వసులు అడవి వెంకట సుబ్బయ్య,అడవి శోబా,గంగాబవాని, వెంకటుసుబ్బయ్య, శ్రీనివాసులు,వెంకటేస్,వెంకటరమణ,రామరాజు,వళావతి,గురారాజు,అచారి,నాగరాజు,శ్రీనివాసులు,హర్షి,శంకయ్య,చంద్రశేఖర్‌రెడ్డి,వెంకటేస్,రమణ,సుదలు చేరడం జరిగింది.ఈర్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్ మృతి

రైల్వేకోడూరు, జులై 31 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని స్థానిక శెట్టిగుంట, ఉప్పరపల్లె ప్రధాన రహదారి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజంపేటకు చెందిన అంబులెన్స్ డ్రైవర్ సురేష్(30) అక్కడికక్కడే మృతిచెందినట్లు కోడూరు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం ఆగి ఉన్న లారీని అంబులెన్స్ ఢీకొనడంతో అక్కడికక్కడే డ్రైవర్ సురేష్ మృతిచెందాడని పోలీసులు తెలిపారు. మృతుడు రాజంపేటకు చెందిన వ్యక్తి అని తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తా

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి**

చింతకొమ్మదిన్నె జూలై :31 ప్రభాతవార్త



టిడిపి అధికారంలోకి వస్తే అజాద్‌నగర్‌ను అన్నివిదాలా అబివృద్ధి చేస్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి స్పష్టం చేశారు.అదికారము సికెదిన్నె పరిదిలోని అజాద్‌నగర్‌లో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిదిగా హాజరైయ్యారు. ఈ సందర్బంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్టంలో ప్రజలు అన్నిరంగల్లో ఇబ్బందు పడుతున్నారన్నారు. మద్యంపైన విచ్చలవిడిగా దరలు పెంచి మందు బాబుల జోబులకు చిళ్లులు పెడుతున్నారని అరోపించారు.పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలు నిత్యావసర వస్తువులు కోనలేని పరిస్తితిలో ఉన్నారని అన్నారు. గత ఎడాది కురిసిన జడివానల కార ణంగా అనేక గ్రామాల్లో ప్రదాన రోడ్లన్నీ గుంతలను తలపిస్తున్నాయని అన్నారు.కొన్నిచోట్ల రోడ్లకు టెండర్లు పిలిచినా బిళ్లులు వస్తాయో, రావో నన్న అనుమానం టెండర్ దారులకు వ్యక్తమవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పుత్తా చైతన్యరెడ్డి టిడిపి మండల కన్వీనర్ టి,క్రిష్ణా రెడ్డి, మాజీమార్కెయార్డు చేర్మెన్ గంధంమోహన్ బాబు, రాష్ట్రమైనార్టీ కార్యదర్శి నజీర్,సికెదిన్నె సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, రాజారావు,కంది సుబ్బిరెడ్డి,పీరుప్రసాద్, నాగేంద్రప్రసాద్‌రెడ్డి. దస్తగిరి,దర్మారెడ్డి, ఒబుల్‌రెడ్డి, మదుసుదన్‌రెడ్డి,లక్ష్మినారాయ ణరెడ్డి,ఎటూరు రామచంద్రారెడ్డి, ఐటిడిపి మండల కోఆర్డినేటర్ దర్బార్‌బాషా అడవి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గోన్నారు.

## చౌడేశ్వరీఅమ్మవారి ధ్వజస్తంభ కార్యక్రమంలో బడిగించల

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలో శ్రీచౌడేశ్వరి అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్‌పర్సన్ శ్రీమతి బడిగించగల విజయలక్ష్మి మరియు వైసీపీ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ, కర్పూరం స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్నారు.

## టెట్ పరీక్షలపై గందరగోళం వద్దు

కడప ఎడ్యుకేషన్, జులై 31, ప్రభాతవార్త:

టెట్ పరీక్ష కేంద్రాలపై పరీక్ష రాసే విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే సరైన మార్గాలు అనువదించాలని ఆర్‌ఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీఈడీ చదివిన విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే టెట్ పరక్ష కోసం కష్టపడి చదివి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆగస్టులో ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్ష కేంద్రాలపై పరీక్ష రాసే అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు.టెట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఉన్న అనుమానాలను అయోమయాన్ని గుర్తించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని జిల్లాల అధికారులకు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, చిత్తూరు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అన్నమయ్య అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డిలు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నుంచి బయట పడే ఆయుధం విద్య

కమలాపురం, జులై 31, ప్రభాతవార్త:

అనాగరికత, మూఢనమ్మకాల నుంచి మన జీవితాలను బయట పడేసే ఒకే ఒక ఆయుధం విద్య అని ప్రముఖ మౌలానా ముఫీ సయూత్ అహమద్, మౌలానా ముఖీ అబ్దుల్ ఖుద్దుస్ తెలిపారు. ఆదివారం స్థానిక కుమ్మరవీధిలోని తాళింలో ఖాజీ సయ్యద్ హుసేన్ బాషా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదరసా ఏ షహీమీరియా తాలిముల్ ఖురానను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజంలో విద్యా విధానాన్ని పెంపొందించడమే ధ్యేయంగా ఈ తాలిముల్ ఖురాను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఇప్పటికే చాలా మంది మూఢ నమ్మకాలలో మునిగి తేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి కోసం విద్య అనే ఆయుధం తప్పనిసరిగా వారికి అందించాలన్న దృఢ సంకల్పంతోనే ఈ మదరసా ఏ షహీమీరియాను సయ్యద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

## నూతన ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణం

కమలాపురం, జులై 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగవరం పంచాయతీలోని విభరాపురం గ్రామంలో నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో టీడీపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు.

## గంగమ్మకు పూజలు

లక్కిరెడ్డిపల్లె, జులై 31, ప్రభాతవార్త:

అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతరలో ఆదివారం గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో రవీంద్ర రాజు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు చెల్లు గంగన్న అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల వివరాలు తెలపండి

– సమస్యలు పరిష్కరించుకోండి : తహసీల్దారు



ఓబులవారిపల్లె, జులై 31, ప్రభాతవార్త: కోర్టుకు సంబంధించిన భూ సమస్యలు, భూ తగాదాలు, కుటుంబ తగాదాలు, కుటుంబ సమస్యలపై ప్రతి సోమవారం, శుక్రవారం రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జీ ఆదేశాల మేరకు ఓబులవారిపల్లె తహసీల్దారు కార్యాలయానికి ప్యారా లీగల్ వాలంటీర్ రావడం జరుగుతుందని ఎటువంటి సమస్యలైనా కోర్టు విషయాలైనా ప్యారా లీగల్ దృష్టికి తెస్తే కోర్టు ద్వారా న్యాయపరమైన చర్యలు తీసుకుంటారని తహసీల్దారు పీరూమున్నీ అన్నారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లడం న్యాయవాదులను సంప్రదించడం వేలకు వేలు ఖర్చు చేస్తుంటారని, డబ్బులు లేని ఇబ్బందులు పడకుండా న్యాయమైన సమస్యల పరిష్కారానికి కోర్టు వారు ఇటువంటి పద్ధతిని అమలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని కోర్టు తగాదాలున్న వారు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను వినతిపత్రం ద్వారా ప్యారా లీగల్ వాలంటీర్‌కు తెలిపితే వాటి సమస్యలు పరిష్కరిస్తారని ఆమె సూచించారు.

## శరవేగంగా పైపులైను మరమ్మతు పనులు

పులివెందుల, జులై 31, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చెన్నారెడ్డి కాలనీలో నక్కలపల్లె సమ్మర్‌స్టోరేజి నుంచి పులివెందులకు సరఫరా అయ్యే మంచి నీటి పైపులైను మరమ్మతులకు గురైంది. దీంతో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు పైపులైను మరమ్మతు పనులు ఆదివారం శరవేగంగా పూర్తి చేశారు. నీటిసమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నందున 30వ వార్డు ప్రజలు, కౌన్సిలరు షాహిద, వార్డు ఇన్‌ఛార్జి సిద్దయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతి అమర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

చిట్వేలి, జులై 31 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని రాజుకుంట గ్రామ పంచాయతిలో ఆదివారం తిరుపతి అమర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రతిపేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆ గ్రామంలోని వైసిపి యువ నాయకులు మాదినేని లోకేష్ అమర్ హాస్పిటల్ వారిని సంప్రదించి తమ పంచాయతిలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఉచితంగా మందులను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రైల్వేకోడూరు సిఐ విశ్వనాథ్‌రెడ్డి, చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అందరికి వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్ధేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులో లేక వ్యాధులపైన సరైన అవగాహన లేక చివరకు ప్రాణాంతకం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వైద్యశిబిరంలో దాదాపు 100 మందికి పైగా పాల్గొన్నారు. సిఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాజుకుంట ఒక మారుమూల ప్రాంతమని, ఇక్కడ ప్రజలు కల్మషం లేనివారుగా ఉంటారని, ఇక్కడ వైద్యశిబిరానికి పెద్దపీట వేస్తూ లోకేష్ ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని రాజుకుంట పంచాయతి యువకులు చాలా చురుకుగా ఉంటారని ఇందుకు నిదర్శనం లోకేష్ అని ముఖ్యంగా సేవా కార్యక్రమాలు చేయడంలో లోకేష్ ముందు ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో రాజుకుంట యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లెలో వర్షపునీటి ప్రవాహానికి పరిష్కారం

పులివెందుల రూరల్, జులై 31, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు బ్రాహ్మణపల్లెలో ఆదివారం వర్షపునీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకిని పురపాలిక కార్మికులు సత్వరం పరిష్కరించారు. ఎస్సీ కాలనీలో వర్షపునీరు నిలిచిన విషయాన్ని కౌన్సిలరు మహేశ్వరరెడ్డి మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే కార్మికులను పంపి నీరు నిల్వ లేకుండా అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని ఎత్తివేయించారు. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కాలనీ వాసులు ఛైర్మన్ వరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.